# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

శనివారం /16.03.2024


# బీఎస్పీకి ఆర్ఎస్ ప్రవీణ్ గుడ్‌బై




తెలంగాణవీణ,హైదరాబాద్

బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ అధికారికంగా ట్వీట్ చేశారు. బరువెక్కిన హృదయంతో బీఎస్పీని వీడాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను ఈ సందేశాన్ని టైప్ చేయలేకపోతున్నాను. కానీ కొత్త మార్గంలో వెళ్లే సమయం వచ్చినందున తాను తప్పక టైప్ చేయాల్సి వచ్చింది. దయచేసి క్షమించండి.. తనకు మరో మార్గం లేదు. కొత్త దారి ఎంచుకోవాల్సిన పరిస్తితి ఏర్పడింది. పరిస్థితులకు అనుగుణంగా కొత్తదారిలో నడుస్తాను. ఇటీవల తెలంగాణలో తీసుకున్న నిర్ణయాలు పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాను. స్వేరోగా తాను ఎవరినీ నిందించను. తనను నమ్మిన వారిని మోసం చేయను. మళ్లీ చెబుతున్నా.. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెలో పదిలంగా దాచుకుంటాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్‌లో పేర్కొన్నారు.పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందే. కష్టసుఖాలు పంచుకోవాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. నిన్న బీఎస్పీ – బీఆర్ఎస్ పొత్తు వార్త బయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు (కవిత అరెస్టుతో సహా) చేస్తున్నది. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. ఈ ప్రస్థానాన్ని ఆపలేను అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# కవిత అరెస్ట్‌పై స్పందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

* కవిత అరెస్ట్ ఓ ఎన్నికల స్టంట్ అని విమర్శ
* కూతురు అరెస్టును కేసీఆర్ ఖండించలేదన్న రేవంత్ రెడ్డి
* నిన్న ఈడీ, మోదీ ఒకేసారి వచ్చారన్న ముఖ్యమంత్రి
* కాంగ్రెస్ 12 స్థానాల్లో గెలుస్తోందని బీజేపీ, బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆగ్రహం

తెలంగాణవీణ,హైదరాబాద్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇదో ఎన్నికల స్టంట్ అని విమర్శించారు. ప్రజాపాలనకు రేపటితో వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తన కూతురు అరెస్టును స్వయంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖండించలేదని గుర్తు చేశారు. ఆయన మౌనాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? అని ప్రశ్నించారు. ఈ అరెస్ట్‌పై కేసీఆర్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోదీ కూడా మౌనంగానే ఉన్నారని వ్యాఖ్యానించారు. వారి మౌనం వెనుక వ్యూహం ఉందన్నారు. గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారని... నిన్న మాత్రం ఈడీ, మోదీ ఒకేసారి వచ్చారన్నారు. బీజేపీ, కేసీఆర్ కుటుంబం కలిసి మద్యం కుంభకోణాన్ని సీరియల్ లా నడిపించాయని మండిపడ్డారు. కవిత అరెస్ట్ కేవలం బీజేపీ, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామా అన్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒకరోజు ముందు ఈ పరిణామం జరిగిందని... ఎందుకో అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 12 లోక్ సభ స్థానాల్లో గెలుస్తుందని సర్వేలు చెబుతున్న సమయంలో తమను దెబ్బతీసేందుకే ఆ రెండు పార్టీలు చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ అరెస్ట్ కేవలం ఎన్నికల స్టంట్ అన్నారు. తెలంగాణకు ప్రధాని మోదీ చేసిందేమీ లేదని ముఖ్యమంత్రి మండిపడ్డారు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదన్నారు.

# ఓజీ నుంచి పవన్ పవర్ ఫుల్ పోస్టర్..

తెలంగాణవీణ,సినిమా




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఓజీ (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). సాహోతో పాన్ ఇండియా డైరెక్టర్ గా మారిపోయిన సుజీత్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గ్యాంగ్ లీడర్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ సీరియల్ కిస్సర్ ఇమ్రాన్ హష్మీ, సీరియల్ నటి శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ తదితరులు ఈ మూవీలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. జపాన్, ముంబై నగరాల్లో ని గ్యాంగస్టర్స్ కథాంశంతో ఎంతో స్టైలిష్ గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, టీజర్, గ్లింప్స్, పవన్ ఫ్యాన్స్ ను ఓ రేంజ్ లో ఆకట్టుకున్నాయి. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఓజీ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ఇది వరకే మేకర్స్ వెల్లడించారు. ప్రస్తుతం పవన్ ఎన్నికల్లో బిజీగా ఉండడంతో ఈ సినిమా షూటింగ్ కాస్త బ్రేక్ పడింది. దీంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురయ్యారు. అయితే తాజాగా ఓజీ నుంచి ఒక పవర్ ఫుల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు మేకర్స్.ఓజీ సినిమాకు స్వరాలు సమకూరుస్తోన్న సంగీత దర్శకుడు తమన్ పవన్ కల్యాణ్ నయా పోస్టర్ ను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ పోస్టర్ లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతూ బట్టల నిండా రక్తంతో కనిపించాడు పవన్. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతోంది. దీనిని చూసిన అభిమానులు తెగ ఖుషీ అవుతున్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెడుతున్నారు. డీవీవీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై డీవీవీ దానయ్య ఓజీ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో ప్రకాశ్ రాజ్, హరీశ్ ఉత్తమన్, అభిమన్యు సింగ్, అజయ్ ఘోష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీ నుంచి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.

# వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల

**ఇడుపులపాయలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన**
**175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులు వీరే**
**ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రోజునే జాబితా విడుదల**

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు మేం సిద్ధం అంటూ సీఎం వైఎస్ జగన్ ఎప్పుడో ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. వై నాట్ 175 అని నినదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటికే నియోజకవరాల వారీగా సమన్వకర్తలను ప్రకటించి జోరు మీదుంది. సరిగ్గా ఏపీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన రోజునే 175 అసెంబ్లీ స్థానాలు 25 లోక్ సభ సీట్లకు వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రకటించింది. ఇంతకు ముందు విడతల వారీగా ప్రకటించిన సమన్వయకర్తల జాబితాలో స్వల్ప మార్పులతో తుది జాబితాను ప్రకటించారు.2019 తరహాలోనే ఈసారి కూడా ధర్మన ప్రసాదరావు, ఎంపీ నందిగామ సురేశ్ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎంపీ అభ్యర్థుల జాబితాను సురేశ్, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ధర్మాన ప్రకటించారు. ఒక్క అనకాపల్లి లోక్ సభ స్థానం మినహా మిగతా చోట్ల అభ్యర్థులను ఖరారు చేశారు.175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలకు గానూ.. సగం నియోజకవరాల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు పోటీ చేసే అవకాశం కల్పించినట్లు ధర్మాన ప్రసాద రావు తెలిపారు. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట బీసీలు పోటీ చేస్తున్నారని.. 11 లోక్ సభ స్థానాల్లో బీసీలను బరిలోకి దింపినట్లు ధర్మాన ప్రకటించారు. సామాజిక మార్పు దిశగా వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన ఉందన్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీల్లాంటి పదవుల్లో ఉన్న14 మందికి ఈసారి అసెంబ్లీ సీట్లు కేటాయించామన్నారు. ఎమ్మెల్యేల్లో 75 శాతం మంది గ్రాడ్యుయేట్లలు, 88 శాతం మంది గ్రాడ్యుయేషన్ ఆపై చదువులు చదివిన వారు ఉన్నారని ధర్మాన తెలిపారు.2023 డిసెంబర్ 11న వైఎస్సార్సీపీ తొలి జాబితాను ప్రకటించింది. ఇందులో భాగంగా మంగళగిరి, గాజువాక సహా 11 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించింది. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలిచిన వైఎస్సార్సీపీ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో 32 మంది సిట్టింగ్‌లకు టికెట్ నిరాకరించింది. షెడ్యూల్ ప్రకారం సీఎం జగన్ మధ్యాహ్నం 12 గంటలలో సమయంలో కడప విమనాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఇడుపులపాయ వెళ్లారు. 12 గంటల 40 నిమిషాలకు వైఎస్ రాజశేఖర రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అక్కడే అభ్యర్థుల జాబితాను ఉంచి ప్రార్థనలు నిర్వహించారు. సరిగ్గా 12 గంటల 58 నిమిషాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించడం ప్రారంభించారు.

**YSRCP MP CANDIDATES**

| S No | Parliament | CANDIDATE NAME | CASTE CATEGORY | CASTE |
|---|---|---|---|---|
| 1 | SRIKAKULAM | PERADA TILAK | BC | KALINGA |
| 2 | VIZIANAGARAM | BELLANA CHANDRA SEKHAR | BC | T Kapu |
| 3 | VISAKHAPATNAM | DR BOTSA JHANSI LAXMI | BC | T Kapu |
| 4 | ANAKAPALLI | | BC | |
| 5 | ARAKU | CHETTI TANUJA RANI | ST | Valmiki |
| 6 | KAKINADA | CHALAMALASETTY SUNIL | OC | Kapu |
| 7 | AMALAPURAM | RAPAKA VARA PRASAD RAO | SC | Mala |
| 8 | RAJAHMUNDRY | DR GUDURI SRINIVASULU | BC | Setti Balija |
| 9 | NARASAPURAM | GUDURI UMA BALA | BC | Setti Balija |
| 10 | ELURU | KARUMURI SUNIL KUMAR YADAV | BC | Yadava |
| 11 | MACHILIPATNAM | DR.SIMHADRI CHANDRASEKHARA RAO | OC | Kapu |
| 12 | VIJAYAWADA | KESINENI SRINIVAS (NANI) | OC | Kamma |
| 13 | GUNTUR | KILARI VENKATA ROSAIAH | OC | Kapu |
| 14 | NARASARAOPETA | DR POLUBOINA ANIL KUMAR YADAV | BC | Yadava |
| 15 | BAPATLA | NANDIGAM SURESH BABU | SC | Madiga |
| 16 | ONGOLE | CHEVIREDDY BHASKAR REDDY | OC | Reddy |
| 17 | NELLORE | VENUMBAKA VIJAYA SAI REDDY | OC | Reddy |
| 18 | TIRUPATHI | MADDILA GURUMOORTHY | SC | Mala |
| 19 | CHITTOOR | N. REDAPPA | SC | Mala |
| 20 | RAJAMPET | PEDDIREDDY VENKATA MIDHUN REDDY | OC | Reddy |
| 21 | KADAPA | Y.S.AVINASH REDDY | OC | Reddy |
| 22 | KURNOOL | BY RAMAIAH | BC | Boya |
| 23 | NANDYAL | POCHA BRAHMANANDA REDDY | OC | Reddy |
| 24 | HINDUPUR | JOLADARASI SANTHA | BC | Boya |
| 25 | ANANTAPUR | MALAGUNDLA SANKARA NARAYANA | BC | Kuruba |

# తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..



తెలంగాణవీణ,హైదరాబాద్

దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఈ షెడ్యూల్ ఎట్టకేలకు ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. అయితే దేశంలో మొత్తం నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండగా, లోక్‌సభ ఎన్నికలు మాత్రం దేశవ్యాప్తంగా 543 స్థానాలకు 7 విడతల్లో జరుగనున్నాయి. 18వ లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఖరారైంది. నవంబర్ 30న తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగగా, కాంగ్రెస్ అధికారంలోకి రావడం తెలిసిందే. ఇప్పుడు తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 4వ విడతలో మే 13వ తేదీన తెలంగాణలోని అన్ని లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. జూన్ 4న ఫలితాలు రానున్నాయని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియా సమావేశంలో ప్రకటించారు. అయితే ఏపీ, తెలంగాణలో ఒకే సారి ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల తేదీలు ప్రకటించడంతో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది.

**తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్:**

నామినేషన్లు ప్రారంభం – ఏప్రిల్ 18
నామినేషన చివరి తేదీ – ఏప్రిల్ 25
పోలింగ్ తేదీ – మే 13
ఎన్నికల ఫలితాలు – జూన్ 4

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ బై పోల్ షెడ్యూల్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి మే 13న పోలింగ్ జరుగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. లాస్య నందిత రోడు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. సార్వత్రిక ఎన్నికలతో పాటు దేశ వ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఉప ఎన్నికలను కూడా ఆయా రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికలతో పాటు వివిధ విడతల్లో నిర్వహించనున్నారు.ఎన్నికల ప్రక్రియలో కోటి 50 లక్షల సిబ్బంది ఉండనున్నట్లు రాజీవ్ తెలిపారు. జూన్ 16వ తేదీ లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. దేశ వ్యాప్తంగా 10 లక్షల 50 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే దేశంలో కోటి 82 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదయ్యారని అన్నారు. ఈ సారి 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ నెంబర్ ప్లేట్ ఛేంజ్




తెలంగాణవీణ,హైదరాబాద్

తెలంగాణలో నేటి నుంచి వాహనాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటే రియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కార ణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సిరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.